Title Code: TELTEL 02105

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్
నెంబర్: 99637 08331

Malkajgiri | Volume: 2 | Issue: 239 | Tuesday, December 10, 2024 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజిగిరి | సంపుటి: 2 | సంచిక: 239 | మంగళవారం, డిసెంబర్ 10, 2024 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /-

# తెలంగాణ తల్లి భావన కాదు....

## భావోద్వేగం



హైదరాబాద్ : రాష్ట్ర ఏర్పాటుపై తొలి ప్రకటన వచ్చిన డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవాలను జరుపుతామని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ స మావేశాల్లో భాగంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ తెలంగా ణ తల్లి ఆకాంక్షలను గత ప్రభుత్వం నెరవేర్చలేకపోయింద ని ఆయన ఆరోపించారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం నడుచుకుంటుందన్నారు. అందుకే ఉద్యమం ఉవ్వెత్తున్న ఎగసిపడుతోన్న సమయం లో ఉద్యమ స్ఫూర్తితో తమ వాహనాలపై అందరూ రాసుకు న్న టిజి పదాలనే తాము అధికారికంగా ప్రకటించి ఆచరణలోకి తీసుకొచ్చామని ఆయన గుర్తు చేశారు. గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో తెలంగాణకు రాష్ట్రీయ గీతమే లేదన్నారు. అందుకే కవి అందెశ్రీ రాసిన 'జయజయహే తెలంగాణ' గీ తాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించామని ఆయన తెలిపారు. 2009, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ ప్రకటనను సోనియాగాంధీ ప్రకటించారన్నారు. సోనియాగాంధీ 78వ జన్మదినం సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను సోనియా నెరవేర్చాని ఆయన పేర్కొన్నారు. మాతృమూర్తిని చూసినట్టే ఉండా దేవత ఇంట్లో ఉంటుందని కానీ, తల్లి ఒడిలో పెరుగుతామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ తల్లిని చూస్తే మాతృమూర్తిని చూసినట్టే ఉండాలని ఆ విగ్రహానికి అలానే తుది రూపు తీసుకొచ్చామన్నారు. దురదృష్టవశాత్తు కొంతమంది కి తెలంగాణ తల్లి అవిష్కరణ నచ్చలేదని ఆ విషయంలో రా జకీయాలు చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం 6.05 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఉంటుందని ఈ ఉత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా పిలుపునిచ్చారు. విగ్రహం ఏర్పాటుకు అన్ని పార్టీల సభ్యులు హాజరు కావాలని స్పీకర్ ద్వారా సిఎం కోరారు. అధికారిక గుర్తింపునిస్తున్నా కోటి రతనాల వీణ నా తెలంగాణ అని%ొ% కవి దాశరథి అన్న ది ముమ్మాటికీ సత్యమేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్ర పంచంలో ఏ జాతికైనా గుర్తింపు ఆ జాతి అస్తిత్వేనని ఆయ న తెలిపారు. ఆ అస్తిత్వానికి మూలం మన సంస్కృతేనని, అందుకు ప్రతిరూపం తెలంగాణ తల్లి అని ఆయన అన్నా రు.

## విభజన సమస్యలపై ఏపీ తిరకాసు..
### అన్ని అంశాల్లో పైచేయి సాధించే యత్నం



రాష్ట్ర విభజనకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పైచేయి సాధించాలని చూస్తున్నది. తెలంగాణ సీఎంగా కేసీఆర్ ఉ న్నప్పుడు కిమ్మనని ఏపీ.. ఇప్పుడు అన్ని అంశాలపై పట్టు బిగించేందుకు ప్రయత్నిస్తున్నది. ఉమ్మడి ఆస్తుల్లో వాటాలు, ఉద్యోగుల పంపిణీలో తలెత్తిన ప్రతిష్టంభన కొలిక్కిరాలేదు. రాష్ట్ర విభజనకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పైచేయి సాధించాలని చూస్తున్నది. తెలంగాణ సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు కిమ్మనని ఏపీ.. ఇప్పుడు అన్ని అంశాలపై పట్టు బిగించేందుకు ప్రయత్నిస్తున్నది. ఉమ్మడి ఆస్తుల్లో వాటాలు, ఉద్యోగుల పంపిణీలో తలెత్తిన ప్రతిష్టంభన కొలిక్కిరాలేదు. ఇటీవల తెలంగాణ అధికారులు విజయవాడకు వెళ్లి ఏపీ ప్రభుత్వంతో జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఆ సమావేశంలో ఏపీ ప్రభుత్వం గతానికి భిన్నంగా తెలంగాణపై పైచేయి సాధించేందుకు ప్రయత్నించినట్టు తెలిసింది. గతంలో తెలంగాణ నుంచి వచ్చిన ప్రతిపాదనలపై ఏపీ అధికారులు కొంత వెనక్కి తగ్గేవారని, ఈ సారి ఏపీ అధికారులు అడుగడుగునా దబాయింపు ధోరణి ప్రదర్శించారని ఆ సమావేశానికి హాజరైన ఓ కీలక అధికారి వెల్లడించారు. విద్యుత్తు సంస్థల విభజన, నిధుల పంపకంపై జరిగిన చర్చలో తెలంగాణకు ఇవ్వాల్సిన 20వేల కోట్లకుపైగా నిధుల గురించి ఏపీ మాట్లాడకుండా తనకు రావాల్సిన 3 వేల కోట్ల గురించి మాత్ర మే అడిగినట్టు తెలిపారు. ఆర్టీసీ ఆస్తుల విభజనను తేల్చని ఏపీ.. సింగరేణిలో వాటా లేకపోయినా పూర్తిస్థాయి వాటా కావాలని పట్టుపట్టినట్టు చెప్పారు. సింగరేణికి సంబంధించిన 'ఆప్మెల్' ఏపీకే కావాలని అడగడంతోపాటు దానిపై తెలంగాణకు హక్కు లేదన్నట్టుగా వాదించిందని, ఉద్యోగుల విభజన సందర్భంగా ఏపీకి కేటాయించిన వారిలో దాదాపు 1,400మంది తెలంగాణకు వచ్చేందుకు సిద్ధం గా ఉన్నట్టు చెప్పిందని తెలిపారు.

## బాక్సాఫీసును కుమ్మేస్తున్న 'పుష్ప-2' హిందీ వర్షన్!

హైదరాబాద్: పుష్ప-2 హిందీ ప్రాంతంలో దుమ్ము రేపేస్తోంది. ఒక్కరోజులోనే రూ. 86 కోట్లు సంపాదించిన తొలి హిందీ డబ్బింగ్ చిత్రంగా చరిత్ర సృష్టిస్తోంది. నాలుగో రోజున బాక్సాఫీసు వద్ద రూ. 291 కోట్లు దాటేసింది. హిందీలో బ్లాక్బస్టర్ గా చెప్పుకుంటున్న జవాన్(రూ. 180.45 కోట్లు), యానిమల్ (రూ.176.58 కోట్లు), పఠాన్ (రూ. 161 కోట్లు)ను కూడా పుష్ప-2 అధిగమించేసింది. హిందీలో మూడు రోజుల్లోనే రూ. 205 కోట్లు ఆర్జించింది. ఈ సినిమా కలెక్షన్లు ఏ మాత్రం తగ్గడం లేదని పివిఆర్ ఐనాక్స్ రెవెన్యూ ఆపరేషన్స్ సిఈవో గౌతం దత్త తెలిపారు. పుష్ప-2 ఒరిజినల్ గా తెలుగు సినిమానే అయినప్పటికీ తమిళ్, కన్నడ, మలయాళం,బెంగాలీ, హిందీ బాషల్లో కూడా వెలువడింది. బాక్సాఫీసు వద్ద సునామీ సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 12000 కు పైగా స్క్రీన్స్ లో విడుదలైన ఇండియన్ సినిమాగా చరిత్ర సృష్టిస్తోంది. నటుడు అల్లు అర్జున్, నటి రష్మిక మందన్న, దర్శకుడు సుకుమార్ కాంబినేషనలో విడుదలైన ఈ సినిమా ఇప్పటికే 10 నుంచి 15 రికార్డులను బ్రేక్ చేసిందని ప్రొడ్యూసర్, ట్రేడ్ నిపుణుడు గిరీశ్ జోహార్ తెలిపారు. విశేషమేమిటంటే హిందీ వర్షన్ పుష్ప-2 యే 60 శాతం రెవెన్యూను తెచ్చిపెట్టింది.




## చట్టసభల్లో అదానీ ప్రకంపనలు!



న్యూఢిల్లీ: అదానీ వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలన్న డిమాండ్‌తో ప్రతిపక్ష కాంగ్రెస్ కొద్ది రోజులుగా ఆందోళన చేస్తోన్న సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం కూడా పార్లమెంట్ ఆవరణలో విపక్ష నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర దృశ్యం కనిపించింది. ప్రధాని మోడీ, పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ పాత్రధారులను కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేశారు. ఈ ఆందోళన ల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూ ర్, సప్తగిరి శంకర్ ఉలక తమ ముఖాలకు మో డీ, అదానీ ఫొటోలున్న మాస్క్‌లు ధరించి వచ్చా రు. వారిద్దరినీ ఫొటో తీస్తూ 'మీ ఇద్దరి మధ్య ఉ న్న బంధమేంటో చెప్పాలని' లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

## దేశంలోని ఏ రాష్ట్రమాత విగ్రహం చూసినా దేవతా మూర్తిగానే..!




పుట్టిన గడ్డను మాతృసమానంగా చూసే సంస్కృతి మనది. అది ఊరు, రాష్ట్రం, దేశం ఏదైనా తల్లిగా భావిస్తాం. మొత్తం భూమండలాన్నే భూదేవత అని కొలుస్తాం. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పిస్తాం. పుట్టిన గడ్డను మాతృసమానంగా చూసే సంస్కృతి మనది. అది ఊరు, రాష్ట్రం, దేశం ఏదైనా తల్లిగా భావిస్తాం. మొత్తం భూమండలాన్నే భూదేవత అని కొలుస్తాం. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పిస్తాం. ప్రేమ గల్ల తల్లి కోసం త్యాగాలకు వెనుకాడం. అటువంటి తల్లికి రూపం ఇచ్చి పూజించుకోవడం కొత్తకాదు. అనాదిగా వస్తున్న సంప్రదాయమే. స్వాతంత్ర్యానంతరం భారతమాతకు ఎందరో మహానుభావులు మేధస్సును రంగరించి భారతమాత రూపమిచ్చారు. చేతులకు గాజులు, మెడలో ఆభరణాలు, తలపై కిరీటంతో భారతమాతను దేవతామూర్తిగా సకల సౌభాగ్యాలతో తయారు చేశారు. ధీరత్వానికి, వీరత్వానికి ప్రతీకగా దుర్గామాత రూపంలో భారతమాతను పూజిస్తుంటాం. భారతమాతకు జై అనే నినాదం వినిపించినా, ఆలపించినా ఉద్వేగానికి గురవుతాం.

## కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత....!

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూశారు. గతకొంత కాలంగా వృద్ధావ్యం రీత్యా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచారు. బెంగళూరు: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూశారు. గతకొంత కాలంగా వృద్ధాప్యం రీత్యా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున బెంగళూరు సదాశివనగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ ఏడాది 29న



ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా బెంగళూరులోని మణిపాల్ హాస్పిటల్‌లో దవాఖానలో చేరారు. నాలుగు నెలలపాటు చికిత్స అనంతరం కోలుకున్న ఆయన ఆగస్టు 28న డిశ్చార్జ్ అయ్యారు. అయితే ఆయనను ఆ తర్వాత కూడా అనారోగ్య సమస్యలు వెంటాడటంతో మంగళవారం తెల్లవారుజామను కన్నుమూశారు.

## తలరాత మారుస్తనని.. తల్లిని మారుస్తవా?..
## చరిత్రను మార్చాలనుకునేది మూర్ఖులే



హైదరాబాద్ : ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల తలరాతలు మారాలి తప్ప తల్లుల విగ్రహాలు కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. మార్పు తీసుకొస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీసుకొచ్చిన మార్పు ఇదేనా? అని ఎద్దేవా చేశారు. రాజసం ఉట్టిపడే తెలంగాణతల్లి రూపాన్ని మార్చిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలరాసేలా అతిపెద్ద అపచారం చేసిందని, పరిహారంగా యావత్ తెలంగాణతల్లికి మంగళవారం నుంచి పాలతో అభిషేకాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిష్కరించిన కాంగ్రెస్‌తల్లి విగ్రహంతో అస్తిత్వంపై జరిగిన దాడికి తగిన రీతిలో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉ న్న బీఆర్ఎస్ కుటుంబసభ్యులందరికీ, ఉద్యమ నాయకులందరికీ విజ్ఞప్తి చేస్తున్నా%ొ% తెలంగాణతల్లిని మళ్లీ ఆవిష్కరించేలా, సోషల్‌మీడియా వేదికలపై డీపీలుగా పెట్టుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణతల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు, పంచామృతాలతో అభిషేకాలు చేయాలని కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన తెలంగాణతల్లి విగ్రహాన్ని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఎన్నికలు ఎప్పుడూ జరిగినా%ొ% ఘంటాపథంగా 100 సీట్లతో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు.

తెలంగాణ షాన్

## సంపాదకీయం

# ఆకాశవాణి అగ్రగణ్య కళాకారుడు...!

నేదునూరి కృష్ణమూర్తి (1927, అక్టోబరు 10 – 2014, డిసెంబరు 8) కర్ణాటక సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి బిరుదు పొందిన వాడు. మొదట్లో వయొలిన్ మీద ఆసక్తితో ఉన్నా తర్వాత గురువుల సలహాపై గాత్ర సంగీతం వైపు మొగ్గు చూపాడు. శ్రీపాద పినాక పాణి వంటి వారి వద్ద శిష్యరికం చేశాడు. అన్నమాచార్య సంకీర్త నలు, రామదాస కీర్తనలను స్వర పరిచాడు. నాదసుధా తరంగిణి అనే ట్రస్టును ఏర్పాటు చేసి స్వరపరిచిన కీర్తనలను వాటి నొటేషన్లతో సహా ప్రచురించాడు.కృష్ణమూర్తి అక్టోబరు 10, 1927 న తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో రామమూర్తి పంతులు, విజయలక్ష్మి దంపతులకు జన్మించారు. ఇంట్లో అందరికన్నా చిన్నవారు. వీరి తండ్రి పిఠాపురం రాజా వారి సంస్థాన కార్యాలయంలో పనిచేస్తూండే వారు. నేదునూరి 1940 లో విజయనగరం మహారాజా సంగీత కళాశాలలో వయొలిన్, గాత్రంలో ప్రాథమిక శిక్షణ పొందారు. కీర్తిశేషులు ద్వారం నరసింగరావు నాయుడు శిష్యుడిగా ఉన్నారు. 1945 నుంచి సంగీత సభలలో పాల్గొంటూ వచ్చారు. 1949లో ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి వద్ద చేసి సంగీతంలో గమకాలు, ఇతర మెళకువలలో శిక్షణ పొంది, సంగీత నైపుణ్యానికి మెరుగులు దిద్దారు. ఆల్ ఇండియా రేడియోలో అగ్రగణ్య కళాకారుడిగా వెలుగులోకి వచ్చారు. 1951 నుండి ఐదు దశాబ్దాలకు పైగా మద్రాసు సంగీత అకాడమీలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చారు. బాల్యం నుండి ఆయనకు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది. అష్టపదులు, తరంగాలు, రామాయణ కృతులు పాడారు. చిన్నతనంలో నేదునూరి గ్రామంలో పెరిగిన ఆయన, విద్వాన్ అప్పా రావు వద్ద వర్ణాలుబీ కల్లూరి వేణు గోపాల రావు వద్ద అష్ట పదులు, తరంగాలు నేర్చు కున్నారు. అప్పల నరసింహం సహాకారంతో విజయ నగరం మహారాజా కాలేజీలో చేరారు. ఆయన అనేక అన్నమయ్య కృతులకు బాణీలు కట్టాడు. "నానాటి బ్రతుకు నాటకము" కీర్తనకు నేదునూరి కట్టిన బాణీని ప్రశంసిస్తూ ఎం. ఎస్. సుబ్బలక్ష్మి "నేదునూరి గారూ, ఆ ఒక్కపాటకు బాణీని కట్టినందుకు మీకు సంగీత కళానిధి ఇవ్వచ్చండి" అని మెచ్చుకున్న సంఘటన. 1991 లో సంగీత కళానిధి పురస్కారం ఇచ్చినప్పుడు సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ ఆయన పేరును ప్రతిపా దించగా, సుబ్బలక్ష్మి ఆ ప్రతి పాదనకు ఆమోద ముద్ర వేశారు. 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారానికి కూడా ఎంపికయ్యారు. సంగీత లోకంలో ప్రముఖ స్థానం సంపాయించు కున్నారు. సంగీత అకాడమీలో యాభై యేళ్ళకు పైగా పాడారు. తన సుదీర్ఘ సంగీత యాత్రలో అనేక సంగీత కోవిదు లయిన ద్వారం వెంకట స్వామి నాయుడు, డాక్టర్ శ్రీపాద పినాక పాణి, లాల్గుడి జయరామన్, ఎం ఎస్ సుబ్బులక్ష్మి, పేరి శ్రీరామ మూర్తి (వయొలిన్), వెంకట రమణ (మృదంగం), నేమాని సోమ యాజులు (ఘటం) ఇత్యాదులచే నేదునూరి కొనియాడ బడ్డారు. నేదునూరి విజయవాడ జీ వీ ఆర్ ప్రభుత్వ సంగీత, నాట్య కళాశాల, ప్రధాన అధ్యాపకుడిగా, సికింద్రా బాద్, విజయ నగరం, తిరుపతి సంగీత కళాశాలలో పని చేసారు. వేంకటేశ్వర, నాగార్జున విశ్వ విద్యాలయాలలో ఆర్ట్స్ విభాగం డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్గా, ఆల్ ఇండియా రేడియో, సంగీత విభాగ ఆడిషన్ బోర్డ్ సభ్యుడిగా పనిచేసారు. కొంతకాలం ఆంధ్ర విశ్వ విద్యాలయం గౌరవ ఆచార్యుడిగా ఉన్నారు. నేదునూరి కృష్ణమూర్తి స్వర పరచిన కీర్తనలలో – దాశరథి శతకం పద్యాలు, రాగ సుధా రసాలతో భద్రాచల రామదాస కీర్తనలు సీడీల రూపంలో తెచ్చారు. అన్నమాచార్య సంకీర్తనలు, పద కదంబం మీద పలు సీడీలు, కేసెట్లు వెలువరించారు. ఆల్ ఇండియా రేడియో భక్తి రంజనిలో కూర్చిన నారాయణ తీర్థ తరంగాలు, రామదాస కీర్తనలు వాసికెక్కాయి. టీ టీ డీ – ఆస్థాన విద్వాంసులుగా నియమితులైయ్యారు. అన్నమాచార్య కృతులని కూర్చి సంగీత లోకానికి అందించారు. మద్రాసు సంగీత అకాడమి నుండి సంగీత కళానిధి గౌరవం అందు కున్నారు. శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం (2002), నేషనల్ ఎమినెన్స్ అవార్డు (2006), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి కళా నీరాజనం పురస్కారం (1995), 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారం అవార్డులు, గౌరవ పురస్కారాలు అందుకున్నారు. నేదునూరి ప్రముఖ శిష్యులలో కళాప్రపూర్ణ చిట్టి అబ్బాయి, శ్రీమతి కోక సత్యవతి, శ్రీమతి కె. సరస్వతి వుధ్యార్తి, జి. బాలకృష్ణ ప్రసాద్, శ్రీమతి శోభారాజు, మల్లాది సోదరులు (శివరామ ప్రసాద్, రవి కుమార్) ఉన్నారు. నేదునూరి 2014 డిసెంబరు 8న, అనారోగ్యంతో బాధపడుతూ 87 సంవత్సరాల వయసులో దేహం చాలించారు. కృష్ణమూర్తి అక్టోబరు 10, 1927 న తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో రామమూర్తి పంతులు, విజయలక్ష్మి దంపతులకు జన్మించారు. ఇంట్లో అందరికన్నా చిన్నవారు. వీరి తండ్రి పిఠాపురం రాజా వారి సంస్థాన కార్యాలయంలో పనిచేస్తూండే వారు. నేదునూరి 1940 లో విజయనగరం మహారాజా సంగీత కళాశాలలో వయొలిన్, గాత్రంలో ప్రాథమిక శిక్షణ పొందారు.

# గాజులరామరంలో ఘనంగా ప్రజా పాలన.. ప్రజా విజయోత్సవాలు









కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామరం 125 డివిజన్ లో 'ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాల వేడుకలు కంటెస్టడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి కూన శ్రీనివాస్ గౌడ్ వివరించారు. అనంతరం సోనియాగాంధీ 79వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో అభివృద్ధి పథంలో నడుస్తోందని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంవత్సరంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ చేస్తుందని కూన శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ బుచ్చిరెడ్డి, డాన్ శీను రవి నారాయణ రెడ్డి నగర్ వైస్ ప్రెసిడెంట్ , ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, రవి నారాయణ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి పున్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దమ్మనిశ్రవణ్ కుమార్, రషీద్ బేగ్, ఐలయ్య గౌడ్, యాం సాగర్ ,తోఫిక్, జహంగీర్, పూలమ్మ, పద్మ, లాల్ మహమ్మద్, కృష్ణ యాదవ్, శ్యామల,గుమస్తా మధుసూదన్, చాంద్ భాషా, బండి శ్రీనివాస్ గౌడ్, గంగారాం, కాజా భాయ్ , షాకీర్, మల్లం శ్రీను, శివ నాయక్, సతీష్, మల్లారెడ్డి, ఈగ ఆంజనేయులు, అరుణ్ కుమార్, లింగం యాదవ్, వెంకటేష్ యాదవ్, భూషణం గౌడ్, రాధిక, కల్పనా రెడ్డి, సంతోష్, రాజి రెడ్డి, చక్రి, రాజేందర్ రెడ్డి, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్ గౌడ్ సల్మాన్, చోటు, పులి సందీప్, నరేష్ గౌడ్, సంతోష్ తదిత రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు









కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమినీ నాగరాజ్ గౌడ్ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కేకేసి వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలు మరియు పరిశుద్ధ కార్మికుల చీరాల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కేక్ కటింగ్ లో పాల్గొని పరిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా అవిజె జేమ్స్ , డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, పండరి రావు , సంతోష్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వర్, బల్ రెడ్డి, అజయ్, నరేందర్ రెడ్డి, వేణు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, బుచ్చి రెడ్డి, అనిల్ రెడ్డి, రహీమ్ , ఖలీమ్, గఫ్ఫార్ , అనిల్ , అరుణ్ ,మహిళ కాంగ్రెస్ నాయకురాలు లలిత , ఫారీన్ ఖాన్ , శ్యామల , శ్రీలత, శైలజ, శరధ, వెంకటలక్ష్మి, లతా, అశ్విని మరియు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.


# ఆశా వర్కర్ల పై అధికారుల వేధింపులకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్** ఆశావర్కర్ల పై ప్రభుత్వ అధికారుల వేధింపులకు నిరసనగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ సాగర్ హోటల్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఈ దేవదానం పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశాలు చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్నారని చాలా సంవత్సరాల నుండి ఆశలకు కనీస వేతనం అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించింది ఆశాలేనని ఇప్పటికీ లెప్రసీ హెచ్ఐవి రోగులను అక్కున చేర్చుకుని వాళ్లకు కావాల్సిన వైద్యాన్ని అందిస్తున్నది ఆశలేనని అలాంటి ఆశ వర్కర్లను ప్రభుత్వ అధికారులు హీనంగా చూస్తూ ఈసాడింపులకు అవమానాలకు గురి అవుతున్నారని తమ చెప్పు చేతలలో మెలగకపోతే వాళ్ల యొక్క ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆశాలపై పెత్తనం తగ్గించాలని లేనిపక్షంలో అధికారులు అనధికారికంగా చేస్తున్న వ్యాపారాలను బహిర్గతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కీలుకాని లక్ష్మణ్, శ్రీనివాస్ ఖలీల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.





# విప్లవ వీరుడు నారాయణ పవార్!



ఆయన ఒక పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు. ప్రాణాలను పణంగా పెట్టీ, ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ త్యాగ ధనుడు. రాచరికంలో బందీ అయిన తెలంగాణ ప్రజల స్వేచ్ఛాకాంక్షను ప్రపంచానికి చాటడానికి, నిజాం ప్రభువు హత్యకై ఆయనపై బాంబును విసిరిన సాహస వంతుడు. ఆయనే పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ నారాయణ పవార్. బాంబు గురి తప్పినా, ఆయన బందీ అయినా, ఆయన త్యాగ నిరతి, స్ఫూర్తి దాయకం అయింది. పవార్ బాంబు వేసిన సంఘటనను పార్లమెంట్‌లో భగత్‌సింగ్ చేసిన సాహసంతో నాటి ప్రజలు పోల్చుకునే వారు. అయితే ఆ సాహస వీరునికి ప్రాధాన్యత దక్కలేదు. తానే స్వయంగా నిరాహార దీక్ష చేస్తే గానీ రాజకీయ ఖైదిగా గుర్తించలేదు. నాటి తరానికి పవార్ ఆదర్శవంతుడే అయినా, చరిత్ర ఆయన కు తగిన ప్రాధాన్యత ఇవ్వని కారణంగా, నాటి తరానికీ స్ఫూర్తి ప్రదాత అయిన పవార్ పేరు కూడా నేటి తరానికీ తెలియని దుస్థితి శోచనీయం. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, హైదరాబాద్ సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో మగ్గక తప్పలేదు. సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపై బడి దోపిడి చేయడం, ఇండ్లు తగల బెట్టడం నానా అరాచకాలు సృష్టించగా, హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. 1926 అక్టోబర్ 3న వరంగల్‌లో జన్మించిన నారాయణరావు పవార్. బాల్యం నుంచే స్వేచ్ఛ భావాలు కలిగి అణచివేత ఏ రూపంలో ఉన్నా సహించేవాడు కాదు. 8వ తరగతిలోనే ఆర్య సమాజ్‌లో చేరాడు. నిజాం నవాబ్ ఆకృత్యాలు చదివాడు. ప్రత్యక్షంగా చూసాడు. అప్పుడే నిజాం నవాబ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించు కున్నాడు. కొంత మంది యువకులతో కలిసి "ఆర్య యువక్రాంతి దళ్" ఏర్పాటు చేశాడు. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుడుగా ఆర్థిక సహాయం చేశాడు. సమకాలీన రాజకీయాలపై నిరంతరం చర్చించేవారు. " మారు వేశాలలతో వెళ్ళి హైదరాబాద్లో. జిన్నా "రెచ్చగొట్టే ఉపన్యాసం విన్నాడు. తెలంగాణ సాయుధ పోరుకు సంఘీభావంగా ఏదైనా చేయాలను కున్నారు. ప్రతి దినం సాయంత్రం నిజాం నవాబ్ దారుల్ షిఫాల ఉండే తన తల్లి సమాధిని దర్శించుకు నేందుకు వెళతాడని తెలుసుకుని మిత్రులతో కలిసి నైజాంను చంపాలని, ప్రాణత్యాగానికైనా సిద్దపడ్డారు. నారాయణ పవార్, పండిత విశ్వనాథ్ బొంబాయి వెళ్లి బాంబులు కొనాలని బయలు దేరారు. మార్గ మధ్యలో షోలాపూర్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ కనబడ్డాడు. విషయం చెప్పారు. ఆరు వందల రూపాయ లిచ్చి జాగ్రత్తలు చెప్పి వెళ్లాడు. బొంబాయి వెళ్లి రెండు బాంబులు, రెండు రివాల్వర్లను తీసుకున్నారు. బాంబులు ఫెయిల్ అయితే రివాల్వర్, అదీ ఫెయిల్ అయితే శత్రువుకు మాత్రం చిక్కకూడదు, పథకం ఎక్కడ పొక్క కూడదు. ఇది పథకం. హైదరాబాద్‌కు వచ్చిన పవార్ నిజాంను ఎందుకు చంపాలనుకున్నది వివరంగా ఒక ఉత్తరం రాసారు. పవార్, జగదీష్, గండయ్యలు దానిపై రక్తంతో సంతకం చేసి నారాయణ స్వామికి ఇచ్చారు. బాంబులు వేసిన తర్వాత విజయవాడకు వెళ్లి ఆ పత్రాన్ని పత్రికలకు, రేడియో సంబంధీకులకు, నారాయణ స్వామి ఇవ్వాలన్నది వారి పథకం. అనుకున్న విధంగా వారు సంసిద్ద మైన క్రమంలో, 1947 డిసెంబర్ 4న సాయంత్రం సుమారు 4 గంటల సమయాన, కింగ్‌కోఠి రోడ్డు నుండి తల్లి సమాధి దగ్గరకు వెళ్లే సమయంలో నిజాం ఇంటి ముందే గండయ్య, జగదీష్‌తో కలిసి పవార్ మాటు వేశాడు. పవార్ అందరికంటే ముందు ఉన్నాడు. ఒకవేళ అతని చేతిలో తప్పింకుంటే రెండోవాడు, అక్కడా తప్పితే మూడో వ్యక్తి పూర్తి చేయాలని రెడీ అయ్యారు. నిజాం కారు పవార్ దగ్గరకు రాంగనే కారుపై బాంబు విసిరాడు. అది గురి తప్పింది. కానీ ఆ బాంబు పేలుడుకు ఒక ఆడ మనిషి చనిపోయింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే నిజాంపై రివాల్వర్‌తో కాల్చాలను కున్నాడు. ఈలోపే పోలీసులు పట్టుకున్నారు. బాంబు శబ్దం విన్న జగదీష్, గండయ్య పథకం విజయవంతమైందని అనుకొని వెళ్లిపోయారు. లేకుంటే నిజాంకు అదే ఆఖరి రోజు అయ్యేది. సైకిల్ ఆధారంగా గండయ్యను కూడా అరెస్టు చేశారు. ఐదు రోజులు నారాయణ పవార్‌ను పోలీసులు నానా చిత్ర హింసలు పెట్టారు. తన కేసును వాదించడానికి కోవడానికి వకీల్‌ను నియమించు కోక, స్వయంగా తానే తన వాదనలను వినిపించు కున్నాడు. ఎందుకు చంపాలను కు న్నాడో విచారణలో వివరించాడు. చివరికి కోర్టు పవార్‌కు ఉరిశిక్ష విధించింది. 1948 సెప్టెంబర్ 18న అది అమలు కావాల్సి ఉండగా, ఒక్క రోజు ముందు సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర భారత్ లో విలీనం అయి పోయింది. సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి, ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశాడు.అతనితోపాటు గండయ్య కూడా విడుదలయ్యాడు. ఎట్టకేలకు పవార్ 2009 ఆగస్టు 9న నాటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ద్వారా పవార్ సన్మానించ బడి నాడు. నారాయణరావు పవార్ 85 యేళ్ళ వయసులో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో, 2010, డిసెంబర్ 8 న కన్నుమూసాడు. తెలంగాణ గర్వించ దగిన పవార్ లాంటి దీరులను, త్యాగ ధనులను భావితరాలకు తెలిసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నాటి చరిత్ర ను మరవకుండా ఉండేందుకు వైయక్తిక, చారిత్రక సంఘటనలను, సందర్భాలను పాఠ్యాంశాలుగా చేయాలి. 8వ తరగతిలోనే ఆర్య సమాజ్‌లో చేరాడు. నిజాం నవాబ్ ఆకృత్యాలు చదివాడు. ప్రత్యక్షంగా చూసాడు.

# కొంపల్లిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు






**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమినీ నాగరాజ్ గౌడ్** 4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలు రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి,ఎలాంటి రాజకీయ లాభాపేక్ష లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆనాటి యుపిఎ ప్రభుత్వ చైర్ పర్సన్ సోనియా గాంధి కి తెలంగాణ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ లు శ్రీవిద్య ప్రశాంత్ గౌడ్, సరిత శివకుమార్ గౌడ్,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,సీనియర్ నాయకులు శివకుమార్ గౌడ్,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు రేణుకా అశోక్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్,కొంపల్లి మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్లా లతా గోపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవి శివాజీ,కొంపల్లి ఫిషర్మన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్,సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి,గోపాల్ రెడ్డి, నిశాంత్ రెడ్డి,మొవ్వ లోకేష్ మరియు కొంపల్లి మున్సిపాలిటీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిపించని...నామా నాగేశ్వరరావు...

# ఖేల్ ఖతం.. దుకాణం బంద్



**ఖమ్మం :** ఆ జిల్లాను చూస్తుంటే.. ప్రతిపక్షనేతలు అస్త్ర సన్యాసం చేశారా అన్నట్లుగా పరిస్థితి మారిందట. గత ప్రభుత్వం హయాంలో ఓ వెలుగు వెలిగిన నేతలంతా.. ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లో వెళ్లిపోవటంతో.. పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారట. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో కారు పార్టీ నేతలు మౌనం.. దేనికి సంకేతమేనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ మాట ఃఖీా నేతలకు అచ్చుగుద్దినట్లు సరిపోతుందంటే అతిశయోక్తి కాదేమో. గులాబీ అధినేత కేసీఆర్ సహా చాలా మంది నేతలూ ఎన్నికల ఫలితాలు తర్వాత జనంలోకి రావటం లేదట. చాలాకాలంగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితం కాగా.. ఇతరకీలక నేతలూ.. నియోజకవర్గాల్లో ఉండని పరిస్థితి నెలకొంది. నమ్ముకున్న నేతలు తమను దూరం పెడుతున్నారంటూ గులాబీ శ్రేణులు, కార్యకర్తలూ ఆందోళనలో ఉన్నట్లు టాక్ నడుస్తోంది.ఒకరిద్దరు ఃఖీా మాజీలు.. అప్పుడప్పుడు నియోజకవర్గాలకు వస్తున్నా.. తూతూమంత్రంగా వచ్చి వెళ్లిపోతున్నారనే వాదనలు ఉన్నాయి. ఆ విషయాన్ని సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరిస్థితి అయితే మరీ దారుణం అంటున్నారు రాజకీయ నిపుణులు. పదేళ్లపాటు అధికారంలో ఉండగా ఓ వెలుగు వెలిగిన ప్రజాప్రతినిధులు.. అధికారం చేజారాక.. జిల్లా వైపు కనీసం చూడటం లేదని టాక్ నడుస్తోంది. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు అయితే.. అసలు సొంత నియోజకవర్గంలో తిరిగిన సందర్భాలు లేవనేది స్థానికులు వాదనగా తెలుస్తోంది. తాము గెలిపించి ఆయన్ను పార్లమెంటుకు పంపించామని.. గెలుపు ఓటములు సహజం అని తెలిసినా.. నామా నాగేశ్వరరావు తమకు అందుబాటులో లేరంటూ కొందరు గులాబీబాస్‌కు కంప్లైంట్ చేసే పరిస్థితి వచ్చిందట.నామా నాగేశ్వరరావు పదవిలో ఉన్నా? లేకున్నా జిల్లాలో కనిపించేది తక్కువేనని ఖమ్మం వాసులే చర్చించుకుంటున్నారట. పార్టీ సముచిత స్థానం కల్పించినా.. జిల్లా ప్రజలను సమస్యలు పక్కన పెట్టి.. సొంత ప్రయోజనాలే లక్ష్యంగా ఆయన పనిచేస్తుంటారని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసి.. ఆరు నెలలు కావొస్తున్నా.. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో నామా పర్యటించిన దాఖలాలు లేవట. ఎప్పుడో ఒకసారి కొత్తగూడెం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు తప్ప.. తమను పట్టించుకోవటం లేదనేది ఓటర్ల మాటగా తెలుస్తోంది. విపక్షంలో ఉన్నా.. తమ సమస్యలపై వినిపించాల్సిన వ్యక్తి.. కనీసం కంటికి కనిపించటం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయిఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లోని సమస్యలపై నాడు గళమెత్తిన నేత.. ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారన్నది కార్యకర్తల ప్రశ్నగా తెలుస్తోంది. కనీసం పార్టీ కార్యక్రమాలకు హాజరుకాలేనంత బిజీగా మారిపోయారా లేక మొహం చెల్లక సొంత ఇలాఖాలో ఉండలేకపోతున్నారా అనే చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోవటంతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై దృష్టి సారించింది. దీంతో నామా తనకు అవినీతి మరక అంటుకుంటుందనే భయంతోనే జిల్లాలో అడుగుపెట్టడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎలాంటి తప్పూ చేయనప్పుడు ఆయన ఎందుకు భయపడుతున్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ కేసు తనపై నమోదవుతుందనే భావనలోనే నామా తమకు దూరం అయ్యారని సొంత పార్టీలోని కొందరు చర్చించుకుంటున్నారట.మరోవైపు.. నామా నాగేశ్వరరావు కూడా పార్టీ మారతారనే వార్తలూ గుప్పుమంటున్నాయి. దీనికోసం అనుచరులతో మాజీ ఎంపీ చర్చలు జరిపినట్లు సమాచారం. మూడుసార్లు ఎంపీగా గెలిపొందినా.. నామా నాగేశ్వరరావు సొంత క్యాడర్‌ను కానీ.. అనుచరగణాన్ని గానీ సమకూర్చుకోలేకపోయారనే అపవాదు మూటగట్టుకున్నారు. అధికారం ఉన్నప్పుడే అడపాదడపా పర్యటనలు మినహా చేసిన అభివృద్ధి లేదనేది మరికొందరి మాటగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. గతంలో ఎమ్మెల్యేలకు తెలియకుండా నియోజకవర్గాల్లో తిరగవద్దని మాజీ సీఎం కేసీఆర్.. ఆనాడు ఆదేశించారట. కాబట్టి దీనికి లోబడే నామా ప్రవర్తిస్తున్నారనే వాదనలూ తెరపైకి వస్తున్నాయి.అంతకుముందు టీడీపీలో ఉన్న సమయంలో కానీ.. తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరినప్పుడు కానీ.. నామాకు.. నా అనే వాళ్లు లేరనేది కార్యకర్తల్లో సాగుతున్న చర్చ. తనకంటూ ప్రత్యేక సైన్యాన్ని సమకూర్చుకోవటంలో ఆయన విఫలం అయ్యారనే పొలిటికల్ వర్గాల్లోనూ టాక్ నడుస్తోంది. ఈ ఘటనలు పరిశీలిస్తే.. నామా సొంత జిల్లాలో పర్యటిస్తే పట్టుమని పదిమంది కూడా రారని కాంగ్రెస్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లు అవుతోందని పొలిటికల్ వర్గాల్లో టాక్.గత ఎన్నికల్లో గులాబీపార్టీ జిల్లాలో భారీగా ఓటమి చెందడానికి నామా నాగేశ్వరరావు ఒంటెద్దు పోకడలు కూడా కారణమనే వార్తలు గుప్పుమంటున్నాయి. అధికారంలో ఉండగా.. తమను పట్టించుకోని మాజీఎంపీకి వ్యతిరేకంగా.. ఓ వర్గం నేతలు పనిచేశారనే వాదనలూ ఉన్నాయి. కారు పార్టీ జెండాను కష్టపడి మోసిన తమకు.. నామా ఎప్పుడూ సహకరించలేదనే కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. జనంలోంచి వస్తున్న వార్తలతో మాజీ ఎంపీ మరింత సతమతం అవుతున్నట్లు సమాచారం.

## మన "బతుకులు" ఛిద్రం చేసిర్రు...

# తెలంగాణ తల్లి చేతిలో "బతుకమ్మను" మాయం చేసిర్రు

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్:** బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవము మరియు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయ ప్రారంభోత్సవంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

కార్యక్రమంలో భాగంగా మొదట గండి మైసమ్మ చౌరస్తా నుంచి బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయం వరకు డప్పు చప్పుళ్ళు, గిరిజన సోదరుల నృత్యాలతో భారీ ర్యాలీగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీలు కేటీఆర్ కి స్వాగతం పలుకగా కార్యక్రమ వేదిక వద్ద మొదట తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయాన్ని తెలంగాణ ఐటి ఐకాన్, మాన్యశ్రీ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ..... ఈ సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ తల్లి విగ్రహ ప్రాశస్త్యం తెలుసా అసలు. తెలంగాణ తల్లి రూపాన్ని చూసిన ఎవరైనా రెండు చేతులు ఎత్తి నమస్కరించే విధంగా ఉండేది. కానీ నేడు కాంగ్రెస్



ప్రభుత్వం తెలంగాణ తల్లి అంటూ ఆవిష్కరించిన విగ్రహం తెలంగాణ తల్లి కాదు... కాంగ్రెస్ తల్లి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో, అనుభవ రాహిత్యంతో మన బతుకులను చిత్రం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను మాయం చేశారు. భరతమాతకు కిరీటం ఉంటుంది. అలాగే మన తెలంగాణ తల్లికి కిరీటం ఉండకూడదా...? లంకె బిందెల కోసం వచ్చిన అని చెప్పే ఈ దొంగ ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎత్తుకు పోయిండు. తెలంగాణ తల్లి విగ్రహంలో మన తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన సుప్రసిద్ధ కోహినూరు వజ్రాన్ని కూడా పెట్టి తెలంగాణ తల్లికి చూడంగానే దండం పెట్టే విధంగా ఆ తల్లికి రూపొందించడం జరిగింది. మన తెలంగాణ ఉద్యమంలో 1952 నుంచి 2014 వరకు వందల, వేల చావులకు కారణమైన ఈ పాలకులు తమ మూర్ఖపు చర్యలతో తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను మాయం చేశారు. రేపు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్నే మాయం చేయాలని చూస్తున్నారు.

ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు మేలుకొని మూర?పు చర్యలతో తెలంగాణ అస్తిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్న ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండకుంటే మన బతుకులను ప్రశ్నార్థకంగా మారుస్తారు ఈ కాంగ్రెస్ నాయకులు. తల్లి విగ్రహన్ని మార్చిన మూరు?లు ఈ ప్రపంచంలో ఎక్కడ లేరు.


ఉద్యమ సమయంలో ప్రజలంతా స్వచ్ఛందంగా ఒక్కొక్క రూపాయి కూడా పెట్టి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాలు ఈ రాష్ట్రంలో, దేశంలో వేలాది సంఖ్యలో ఉన్నాయి. ఎన్ని విగ్రహాలను మారుస్తావు రేవంత్ రెడ్డి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల తలరాతలు మారాలి కానీ తల్లులు మారడం తప్పు. కాంగ్రెస్ సన్నాసులు ఏ ఒక్క చరిత్రను మారుస్తా అనుకుంటున్నారు. మనం జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండకపోతే పెద్దలు చెప్తారు సింహాలు తమ గాధ తాము చెప్పుకోకపోతే వేటగాళ్ల చెప్పే పిట్ట కథలే చరిత్రగా మారుతాయి అని చెప్తారు. ఇవాళ వేటగాళ్ల క్రూరమైన పరిహాసం ఎవరైతే తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు నిజం కావొద్దు అంటే ఎప్పటికప్పుడు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని జాగృతం చేయాలి. మేడ్చల్ లో మా తమ్ముడు రాజు, మరో తమ్ముడు వివేకు ఇంత శ్రమ తీసుకొని మిమ్మల్ని అందరిని ఒక దగ్గరికి తీసుకొచ్చి అద్భుతంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు.

పాలాభిషేకం చేద్దాం ఆ తల్లికి జరిగిన తప్పుకు క్షమాపణ అడుగుదాం. ఈ కాంగ్రెస్ మూరు?లకు చరిత్ర తెలవదు . ఈ సన్నాసులను క్షమించమని చెప్పాలంటే చాలా ఉన్నాయి. ఎంత దొంగ మాటలు రేవంత్ రెడ్డి ... రెండు లక్షల కంటే తక్కువనే లోన్లు ఉన్నాయి. రుణమాఫీ ఎంత అంటే మొత్తం తిప్పి తిప్పి కొడితే 18 కోట్ల తొంబై ఎనిమిది లక్షలు. ఆ రుణమాఫీని ఏదో నామమాత్రంగా చేసి రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేశానని చెప్పుకుంటున్నావా... రేవంత్ రెడ్డి సంవత్సరం నుంచి అంటే అదానీ కోసం, అల్లుని కోసం, అన్నదమ్ముల కోసం, బావమరిదికి రాష్ట్ర ఖజానాను పంచి పెడితున్నారు. వచ్చే సంవత్సరం అనుముల అన్నదమ్ములు అంబానీ ని కూడా దాటిపోయే స్థాయికి తెలంగాణలో విచ్చలవిడిగా దోపిడీ చేస్తా ఉన్నారు. అందుకే మిమ్మల్ని సందర్భంగా కోరేది ఒక్కటే ఈ మోసగాలను నమ్మడానికి వీల్లేదు. రేపు గ్రామపంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు కావచ్చు ఆ తర్వాత వచ్చే శాసనసభ ఎన్నికలు కావచ్చు అప్రమత్తంగా ఉందాం. మెంబర్షిప్ నుంచి మొదలుపెడితే అన్ని కార్యక్రమాలు కూడా చేసుకొని ఒకవైపు ప్రజలకండగా ఉంటూ ప్రజా పోరాటాల్లో కీలకపాత్ర పోషిస్తూ మరొకవైపు బ్రహ్మాండంగా పార్టీని నడుపుకుందాం. మేడ్చల్లో ఇంత బ్రహ్మాండమైన కార్యక్రమం నిర్వహించిన మా తమ్ముడు మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజుకి వారికి సహకరించిన ఎమ్మెల్యే కేపీ వివేక్ కి అందరికీ కృతజ్ఞతలు. అనంతరం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు, మేడ్చల్ జిల్లాకు ఎమ్మెల్యేలు కెపి. వివేకానంద్, మాధవరం కృష్ణారావు, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,మాజీ మంత్రులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పలు మున్సిపల్ కార్పొరేషన్లకు చెందిన మాజీ మేయర్లు, కార్పొరేటర్లు మున్సిపాలిటీలకు చెందిన చైర్మన్లు, కార్పొరేటర్లు, వార్డు సభ్యులు, మహిళా నాయకురాలు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## సాగర్ పాత్రలో వింటేజ్ లుక్....!



హీరో ఉస్తాద్ రామ్ పోతినేని క్యారెక్టర్లు, లుక్స్ పరంగా ఎప్పటికప్పుడు విభిన్నంగా కనిపిస్తూ ప్రేక్షకులను అలరిస్తుంటారు. ఇప్పుడు మరో కొత్త లుక్, క్యారెక్టర్‌తో హీరోగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన కథానాయకుడిగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో యువ దర్శకుడు మహేష్ బాబు పి తెరకెక్కిస్తున్న సినిమా హీరో క్యారెక్టర్ లుక్‌ను శుక్రవారం విడుదల చేశారు. నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్న ఈ సినిమా హీరోగా రామ్‌కు 22వది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు.

ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు. శుక్రవారం ఆయన క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు. 'మీకు సుపరిచితుడు మీలో ఒకడు మీ సాగర్' అం టూ రామ్ పాత్రను పరిచయం చేశారు దర్శకుడు మహేష్ బాబు. రామ్ క్యారెక్టర్ లుక్ చూస్తే వింటేజ్ ఫీలింగ్ కలుగుతుంది. పాత రోజుల్లో ఉపయోగించే సైకిల్, రామ్ లాంగ్ హెయిర్, క్లీన్ షేవ్, అన్నిటికి మించి రామ్ ముఖంలో నవ్వు ఫస్ట్ లుక్ చూడగానే ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు శుక్రవారం రెగ్యులర్ షూటింగ్ మొదలైందని దర్శక నిర్మాతలు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతోంది. రామ్ జంట గా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది.

# స్నేహితుడి కోసం......



స్నేహితుడి కోసం..పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తినే ఐస్ క్రీమ్‌లను రుచితో పాటు నాణ్యతతో అందించడమే లక్ష్యంగా 'డెయిరీ ట్రెండ్స్' అనే సంస్థను స్థాపించారు శ్యాంసుందర్ రెడ్డి.

శుక్రవారం అమీర్‌పేట్ మ్యారిగోల్డ్ హోటల్‌లో డెయిరీ ట్రెండ్స్ సంస్థ లోగో, ఉత్పత్తుల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, హీరో విశ్వక్‌సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,'రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్ళడంలో, ఉపాధి కల్పనలో ప్రైవేట్ రంగ సంస్థలు, వ్యాపార పరిశ్రమలు ఎంతో కీలకం' అని తెలిపారు. 'ఇది కమర్షియల్ ఈవెంట్ కాదు. నా స్నేహితుడి కోసం ఇక్కడకు వచ్చాను. రెండో తరగతి నుంచి పదో తరగతి వరకూ ఇద్దరం కలిసి చదువుకున్నాం. నాకు లాంచింగ్ విషయం తెలియగానే, నేనే వస్తా అని చెప్పా. 'లైలా' షూటింగ్ కోసం నైట్ షెడ్యూల్స్ జరుగుతున్నాయి. లుక్ రివీల్ కాకూడదని అనుకున్నా. కానీ మాస్క్ పెట్టుకుని వస్తే బాగోదని ఇలా వచ్చేశా. డెయిరీ ట్రెండ్స్ ఐస్ క్రీమ్ బ్రాండ్ బాగా పాపులర్ అవ్వాలి. నా మిత్రుడికి మంచి పేరు తీసుకురావాలి. ఐస్ క్రీమ్ అంటే ఇష్టపడని వాళ్లు ఎవరూ ఉండరు. ప్రతి ఒక్కరికీ కావాల్సిన అన్ని ఫ్లేవర్స్ కూడా డెయిరీ ట్రెండ్స్‌లో అందుబాటులో ఉన్నాయి.

నేను కూడా టేస్ట్ చేశాను. అన్ని ఫ్లేవర్స్ చాలా టేస్టీగా ఉన్నాయి. అలాగే క్వాలిటీ కూడా చాలా బాగుంది. అందరూ తప్పకుండా టేస్ట్ చేయండి' అని విశ్వక్‌సేన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డెయిరీ ట్రెండ్స్ సీఈవో శ్యాంసుందర్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, నిర్మాత బండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవర్‌ఫుల్ కంటెంట్‌తో పాన్ ఇండియా సినిమా...



'విరూపాక్ష', 'బ్రో' వంటి బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత హీరో సాయి దుర్గ తేజ్ ఓ పాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నారు. ఇది ఆయన హీరోగా నటిస్తున్న 18వ చిత్రం. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తున్నారు. 'హనుమాన్' వంటి సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్‌గా ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈనెల 12న ఈ చిత్ర టైటిల్ అనౌన్స్ మెంట్, గ్లింప్స్‌ని రిలీజ్ చేస్తున్నట్లు తెలియజేశారు.

## యాక్షన్ సన్నివేశాలతో అదరగొట్టిన టీజర్!



బాలీవుడ్ సూపర్ స్టార్ సన్నీ డియోల్ యాక్షన్- ప్యాక్డ్ మూవీ 'జాట్' కోసం మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో తొలిసారి కలిసి పనిచేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌తో భారీ అంచనాలను సృష్టించింది. తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. పూర్తి యాక్షన్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. యాక్షన్ సన్నివేశాల్లో సన్నీ డియోల్ అదరగొట్టాడు. రణదీప్ హుడాను మెయిన్ విలన్‌గా పరిచయం చేయడంతో టీజర్ థ్రిల్లింగ్ నోట్‌తో ముగిసింది. దర్శకుడు గోపీచంద్ మలినేని మాస్ -అప్పీలింగ్ యాక్షన్‌ని తీయడం లో తన ప్రతిభను అద్భుతంగా చూపించారు.

మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లపై నిర్మించిన ఈ సినిమా నిర్మాణ విలువలు అత్యద్భుతంగా ఉన్నాయి. తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రిషి పంజాబీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని అబ్బురపరిచే విధంగా చూపించాయి. ఈ చిత్రంలో వినీత్ కుమార్ సిం గ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏప్రిల్ 2025 వేసవిలో ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది.

## 'స్పిరిట్' మూవీని ఆదరించండి...!



'కష్టపడిన వారికి ఎప్పుడైనా ఫలితం దక్కుతుంది. శ్రమజీవికి కష్టం, శ్రమ విలువ తెలుసు. అందుకే ఈ సినిమాను ఎంతో ప్రాణం పెట్టి తీశారు. ఖచ్చితంగా ఈ సినిమా అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకం నాకుంది. రాయలసీమ ప్రాంతంలో నేటికీ కొనసాగుతున్న మాతంగుల జీవన విధానంపై ఈ సినిమాను తీశారు. గ్రామాల్లో పెత్తందారులు సాగించే దురాగతాలను కళ్లకు కట్టినట్లుగా ఈ సినిమాలో చూపించారు. అందరూ ఈ సినిమాను ఆదరించాలి. సామాజిక దృక్పథంతో దురాచారాలను ఎండగడుతూ తీసిన 'స్పిరిట్' మూవీ మంచి విజయాన్ని సాధించాలి. ఒక రైతు మహిళ కుటుంబం తన జీవితంలో శ్రమించిన డబ్బంతా ఈ సినిమాలో పెట్టింది. ' అని నటుడు సుమన్ కోరారు.

హార్రర్ జోనర్‌లో చెన్నెబోయిన చిన్న వెంకటస్వామి సమర్పణలో 8త్ వండర్ సినిమా బ్యానర్‌పై 'స్పిరిట్(ఈజ్ నాట్ వన్)' సినిమా త్వరలో విడుదల కానుంది. రవిబాబు, సత్యప్రకాష్, చిత్రం శ్రీను తదితరులు ప్రధాన తారాగణం. రమ్య, ప్రియ, పింకీ నూతన పరిచయం. యూట్యూబ్‌లో రైతు నర్సమ్మ గురించిన వీడియోలు చూసి తానే హైదరాబాద్‌కు పిలిపించుకుని 'స్పిరిట్' మూవీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నిర్మాత చెన్నెబోయిన వెంకట నర్సమ్మ, ఆమె భర్త చెన్నెబోయిన చిన వెంకటస్వామిలను అభినందించారు. ఈ సందర్భంగా నిర్మాత చెన్నెబోయిన వెంకట నర్సమ్మ మాట్లాడుతూ ఈ సినిమాలో మొత్తం మూడు పాటలు, రెండు ఫైట్లు ఉన్నాయన్నారు.

వాటిలో ఒక పాటను చిత్రం శ్రీను ఆలపించారన్నారు. ఈ సినిమాకు దర్శకత్వం సిహెచ్. వెంకటరవీంద్రనాథ్ (ఎంఎస్), సంగీతం సంతోష్ కావాలి, సినిమాటోగ్రఫీ పి. భరత్‌రాజ్‌కమల్, ఎడిటర్ కెవివై పాపారావు వ్యవహరిస్తున్నారు.

## అతిథి పాత్రల్లో యంగ్ హీరోలు..?



నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరిలు ముఖ్య పాత్రల్లో దర్శకుడు బాబీ కొల్లి తెరకెక్కిస్తున్న భారీ చిత్రం డాకు మహారాజ్. ఇటీవల విడుదలైన టైటిల్ టీజర్‌లో బాలకృష్ణ సరికొత్త లుక్, అద్భుతమైన విజువల్స్ కట్టిపడేశాయి.

తాజాగా 'డాకు మహారాజ్' చిత్రీకరణ పూర్తయిందని నిర్మాతలు ప్రకటించారు. అయితే ఈ సినిమాలో ప్రేక్షకులను థ్రిల్ చేసే విధంగా క్రేజీ అతిథి పాత్రలు ఉంటాయని తెలిసింది. టాలీవుడ్‌లోని కొందరు యంగ్ హీరోలు అతిథి పాత్రల్లో కనిపించి ఆశ్చర్యపరచబోతున్నారట. ముందుగా ప్రకటించినట్లుగానే సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. 'డాకు మహారాజ్' చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.

## మీకు సుపరిచితుడు మీలో ఒకడు....!





క్యారెక్టర్లు, లుక్స్ పరంగా ఎప్పటికప్పుడు డిఫరెన్స్ చూపించే హీరో రామ్. ఇప్పుడు మరో కొత్త లుక్, క్యారెక్టర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన కథానాయకుడిగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో యువ దర్శకుడు మహేష్ బాబు పి తెరకెక్కిస్తున్న సినిమా హీరో క్యారెక్టర్ లుక్‌ను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్న ఈ సినిమా హీరోగా రామ్‌కి 22వది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు. 'మీకు సుపరిచితుడు మీలో ఒకడు మీ సాగర్' అంటూ రామ్ పాత్రను పరిచయం చేశారు దర్శకుడు మహేష్ బాబు. రామ్ క్యారెక్టర్ లుక్ చూస్తే వింటేజ్ ఫీలింగ్ కలుగుతుంది. పాత రోజుల్లో ఉపయోగించే సైకిల్, రామ్ లాంగ్ హెయిర్ అండ్ క్లీన్ షేవ్, అన్నింటికీ మించి రామ్ ముఖంలో నవ్వు ఫస్ట్ లుక్ చూడగానే ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు రెగ్యులర్ షూటింగ్ మొదలైందని దర్శక, నిర్మాతలు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో చిత్రీకరణ జరుగుతోంది.

రామ్‌కి జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్ : అవినాష్ కొల్లా, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: మధు నీలకందన్, మ్యూజిక్: వివేక్ మెర్విన్, సీఈవో: చెర్రీ, ప్రొడ్యూసర్స్: నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి, కథ- కథనం - దర్శకత్వం: మహేష్ బాబు పి. నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్న ఈ సినిమా హీరోగా రామ్‌కి 22వది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు.

## మీనాక్షి చౌదరి అందాలు అదరహో...

నడుము అందాలన్నీ ప్రదర్శిస్తూ కుర్రకారును ఉక్కిరి బిక్కిరి చేస్తుంది మీనాక్షి చౌదరి. రోజు రోజుకు గ్లామర్ డోస్ రెట్టింపు చేస్తూ.. తన సొగసులతో మైమరిపిస్తోంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఆమె హాట్ ఫొటోలు జోరుగా వైరల్ అవుతున్నాయి. ముద్దుగుమ్మ అందాల షోకు అభిమానులు ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా ఈ బ్యూటీ నటించిన లక్కీ భాస్కర్ మూవీ గ్రాండ్ సక్సెస్‌ను సొంతం చేసుకుంది. వలపుల వయ్యారాలతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేస్తోంది మీనాక్షి చౌదరి. తాజాగా ఫొటో షూట్‌లో ఈ బ్యూటీ రెచ్చిపోయింది. హాట్ హాట్‌గా ఫోజులిస్తూ రచ్చ చేసింది. అందాలను ప్రదర్శిస్తూ కుర్రాళ్లకు కంటిమీద కునుకు లేకుండా చేసింది.



Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **Title Code: TELTEL 02105**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com